**కథ**

# గోరంత దీపం

**ఇంటికీ పెరటి గోడలకూ హడావిడిగా సున్నం కొట్టినట్లున్నారు. ఇల్లు పాతది కాబట్టి కొత్తదనాన్ని జీర్ణించుకున్న పాతతరం వారిలాగా బలవంతంగా మెరుస్తోంది.**

అనుకోకుండా పక్కయింటి గోడ వైపు చూసింది మైత్రి. గోడ ఎత్తేం పెంచలేదు. పెద్ద వాళ్ళు సులభంగా గోడ దూకవచ్చు. పిల్లలే... ఆ ఊహ రాగానే మైత్రి కళ్ళు అనుకోకుండా ఆ గోడమీద ఒక చోట ఆగిపోయాయి. ఎంత సున్నం కొట్టినా అక్కడ సిమెంట్ చేయ పోవడంతో కొద్దిగా పెచ్చులూరి గుంతలాగా వున్న ఆ ప్రదేశం అలాగే వుంది.

అక్కడ కాలుపెట్టి గోడ దూకడానికి ప్రయత్నించే ఓ పిల్లాడి గొంతు ఎక్కడి నుంచో వినపడింది.

''ఏయ్ పిల్లా! ఆ జాంకాయ అందించు!'' పక్కింటినుంచి తమ పెరట్లోకి వాలిన జామచెట్టు కొమ్మల్లోంచి రాలిన ఓ జాంకాయ తన కాళ్ళ ముందుంది.

తను వంగి ఆ కాయ తీసుకుంటూ 'మా యింట్లో పడింది కాబట్టి యిది మాదే!'' అంది తను.

ఆ అబ్బాయి గోడ దూకి తన ముందుకొచ్చాడు.

''కొత్తగా వచ్చారా ఆ యింట్లోకి?'' తనే అడిగింది.

''అవును. కొన్నాం!'' ఆ కుర్రాడు కొంచెం గర్వంగా చెప్పాడు.

అవతలనించి ''చంద్రం ఎక్కడున్నావురా?'' అని గట్టిగా ఓ ఆడకంఠం వినిపించింది.

ఆ పిల్లవాడికి గోడ అందలేదు. కొంచెం పెచ్చులూరిన చోట కాలు పెట్టి చెంగున అవతలకి దూకబోయాడు.

''అయ్యో! పడిపోగలవు, జాగ్రత్త!'' కంగారుగా అంది తను.

''నాకలవాటే!'' ఆ అబ్బాయి రివ్వున పరిగెత్తాడు.

మైత్రి గోడ దగ్గరికి వెళ్ళి నిలబడింది.

''ఏం చేస్తున్నావు మైత్రీ అక్కడ?'' వదిన మాటలకు ఉలిక్కిపడింది.

''కల్పన కోసమేనా? తను నిన్ననే అత్తగారింటి నుంచి వచ్చింది. నీకు తెలుసు కదూ! వాళ్ళ పెద్దన్నయ్యా, నాన్నా ఒకేసారి స్కూటర్ ఆక్సిడెంట్లో పోయిన సంగతి..''.

తెలుసన్నట్లు తలూపి లోపలికి వచ్చింది మైత్రి.

మధ్యాహ్నం భోజనాల దగ్గర రకరకాల పిండి వంటలు చేశారు. మాటల మధ్యలో మళ్ళీ వదిన అంది.

''కల్పన ఇంట్లో లేనట్లుంది. లేకపోతే ఈపాటికి వచ్చేదే. అన్నట్టు అల్లరి చిల్లరిగా తిరిగే చంద్రం ఎంత బుద్ధిమంతుడయ్యాడనుకున్నావ్? అతనే కనుక బాధ్యత తీసుకోకపోతే వాళ్ళ వదినా తల్లీ పిల్లలు వీధినపడేవాళ్ళు! పాపం, వాళ్ళ నాన్న బ్రతికి ఉన్నన్నాళ్ళూ తిట్టిపోసేవాడు అతన్ని!''

వదిన ఏదో చెబుతూనే వుంది. మైత్రి ఏం మాట్లాడలేదు. భోంచేశాక పడుకుంది. కలత నిద్ర! ఎవరో చేతులు సాచి పిలుస్తున్నారు! ఎవర తను? రమేషా?

''మీరు ఇండియా నుంచి తిరిగొచ్చాక అయినా నాకు బదులు చెబుతారు కదూ?'' చిరునవ్వుతో అడుగుతున్నాడు.

''మీ అన్నయ్య కూతుర్ని, అక్కయ్య కొడుక్కిచ్చి చేస్తారట. వాళ్ళు నీ ముందరి పిల్లలు. నీకు పెళ్ళి కాకుండా వాళ్ళకి పెళ్ళి అయితే ఏం బాగుంటుంది మైత్రీ! నువ్వు పెళ్ళి చేసుకో'' అంది తల్లి.

నిజమే! చిన్న వయసులో భర్తను కోల్పోయిన అక్క కొడుకుల్లో ఒకడు బ్యాంక్ ఆఫీసరయ్యాడు. రెండోవాడు ఇంజనీరయ్యాడు. తన కష్టం వృథా పోలేదు. ఒక్కపూట అన్నం పెట్టాలంటే విలవిలలాడిపోయే వదిన ఈరోజు తన కూతుర్నిస్తానంటోంది. బాధ్యతల బరువు మోయలేక అప్పుడప్పుడూ ఇంట్లోంచి పారిపోయే అన్నయ్యా, ఇరవై నాలుగ్గంటలూ పేకాడే తండ్రీ- ఇవన్నీ మైత్రికి నిద్రలో అలజడి లేపాయి. ఎవరివో మాటలు వినపడుతోంటే ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది.

ఎదురుగా కల్పన! పక్కనే బొమ్మల్లాంటి ఇద్దరు పిల్లలు! కల్పన దాదాపు కౌగలించుకున్నంత పని చేసింది.

కల్పన ఏం మారలేదు. కొద్దిగా **లావయ్యిం**దంతే!

''ఎన్నాళ్ళయ్యింది మైత్రీ నిన్ను **చూసి!** దాదాపు ఏడేళ్ళు కదూ! అయినా మధ్య**లో ఒక్క**సారి కూడా రాలేదేం? ప్రతిమ వచ్చి **వెళ్ళింది** కదా?'' గబగబా మాట్లాడుతోంది కల్పన.

చాలా రోజుల తర్వాత మైత్రీ **సంగమం** ముఖంలో ప్రతిబింబిస్తోంది కల్పనకి.

''డాబా మీదకి వెళ్దామా?'' మైత్రి **అంది** మెల్లగా, రెప్పలమాటున తడీ, కంఠంలో **సడీ** కల్పన గమనించకుండా.

కాఫీల్లాంటీ ఫార్మాలిటీస్ పూర్తయ్యాక పిల్లలు కింద ఆడుకుంటుంటే, ఇద్దరూ డాబా మీదకి నడిచారు. కల్పనా వాళ్ళ యింటి మేడమీద గది వుంది. మైత్రి యింటికి లేదు. గోడ ఒక్కటే అడ్డం! చిన్నప్పుడు ఎప్పుడూ గోడలు దూకి వెళ్ళే వాళ్ళు!

''ప్రతిమ నెలకిందటే వచ్చింది. తెలుసు కదూ!'' చల్లటి గాలికి కూర్చుంటూ వుండగా అడిగింది మైత్రి.

కల్పన తలవూపింది.

''ఎందుకు తెలీదు! ఓసారి వెళ్ళి కలిశాను, చాలా డిప్రెషన్లో వుంది. అందుకని ఏం కదిలించకుండా వచ్చేశాను. అయినా వాడికేం రోగం? అసలు ప్రతిమకు విడాకులు ఇవ్వడానికి. వాడికి మనసెలా వచ్చింది?'' బాధగా అంది కల్పన.

''ఏం చేస్తాం కల్పనా? వాళ్ళ సంస్కృతే అలాంటిది, సర్దుకుపోవాల్సిన అవసరం వాళ్ళకేముంది? వేరే అమ్మాయితో పరిచయం అయింది అతనికి. సమాజమూ, కట్టుబాట్లూ అక్కడ మనిషిని బందీని చేయవు. అందుకే సులభంగా తెంచుకోగలిగాడు!'' నిట్టూర్చింది మైత్రి.

''మరి పిల్లలు, బాబుని అతనే తీసుకున్నాడు కదూ?'' కల్పన అడిగింది.

''అవును. పాపని ప్రతిమ తెచ్చుకుంది. బాబుని వదిలి వచ్చేటప్పుడు ప్రతిమ పడిన నరకం చూస్తే ఆ బాధ మాటల్లో వర్ణించలేను'' మైత్రి కళ్ళల్లో పల్చటి నీటిపొర కదిలింది.

కొంచెంసేపు మాట్లాడలేదు కల్పన.

''ఏమిటో ఈ జీవితాలు? కాలేజీ రోజుల్లో వెండి చెంచాతో పుట్టిందని ప్రతిమని **చూసి** అందరూ అసూయపడే వాళ్ళు! నేను డిగ్రీతో చదువాపేస్తే, నువ్వు చదువే ధ్యేయంగా పెట్టుకున్నావ్? ప్రతిమకే కదా ఎమ్మెస్సీ అవగానే **పెళ్ళ**య్యింది! అతను ఇంజనీరు, పైగా **అమెరికా** సంబంధం అంటూ ప్రతిమ **అదృష్టానికి**

అందరూ అసూయపడ్డారు. ఛ! ఎవరి దృష్టి తగిలిందో'' కల్పన బాధగా అంది.

''ప్రతిమ సంగతి సరే! నీ విషయం చెప్పు! నీ పెళ్ళి విశేషాలూ మీవారి గురించీ చెప్పు. అన్నట్టు సారీ కల్పనా నాన్నగారూ, మీ పెద్దన్నయ్యా ఆక్సిడెంట్లో పోయారట కదా, మీ షాపువెవరు చూసుకుంటున్నారు?'' సంభాషణ మారుస్తూ అడిగింది మైత్రి.

కల్పన మొహంలో కొద్దిగా విషాదం తొంగి చూసింది.

''అవును. అయిదేళ్ళవుతోంది. నువ్వు వెళ్ళకముందే మా పెళ్ళి నిశ్చయమయ్యింది. నీకు చెప్పలేదు. నీ హడావిడిలో మునిగున్నావు. నిశ్చితార్థం పెట్టుకోలేదమకో. ఎదురు వియ్యం తెలుసనుకుంటాను!'' కల్పన ఆగింది.

''చంద్రం అన్నయ్య భార్య అంటే మా వదిన అనిటేది, చిన్నప్పుడే పోలియో వల్ల కాళ్ళు చచ్చుబడిపోయాయి. తల్లిదండ్రులు పోయాక ఎవరు చూస్తారు ఎంత ఆస్తివున్నా అని మా అత్తగారూ, మామగారు ఎలాగయినా పెళ్ళి చేయాలనే పట్టుదలతో ఈ సంబంధం కుదిర్చారు. మా కుటుంబమూ మధ్యతరగతి కుటుంబమే నీకూ తెలుసు! చిన్నన్నయ్య డిగ్రీ కూడా పూర్తి చేయలేదు. పైగా అక్కడా యిక్కడా యాభై వేల వరకూ అప్పు చేశాడు. నాన్నగారు ఇంక అన్నయ్య దారిలోకి రాడను కుని ఇల్లరికానికి కూడా ఒప్పుకొని ఈ సంబంధం కుదిర్చారు. కనీసం ఆస్తి అయినా వస్తుందని. నేను వద్దని మొండికేశాను నాకోసం అన్నయ్య జీవితం బలికాకూడదని. కానీ అన్నయ్య నన్ను బలవంతంగా ఒప్పించాడు'' కల్పన నిట్టూర్చింది.

''మా పెళ్ళిళ్ళయిపోయాయి. వస్తూ, పోతూ రెండేళ్లు గడిచాక, యాక్సిడెంట్లో మా పెద్దన్నయ్యా, నాన్నగారూ పోయారు. అమ్మా, వదినా దిక్కులేనివాళ్లయిపోయారు. ముగ్గురు పిల్లల్తో వదిన ఎక్కడికి వెళ్తుంది. మా అత్తగార్ని, మామగార్ని ఒప్పించి చంద్రం అన్నయ్య సంసారభారం నెత్తిన వేసుకున్నాడు. ఇక్కడ షాపు చూసుకుంటాడు. వారం వారం వచ్చిపోతుంటాడు. అన్నయ్య పడే కష్టం అమ్మ చూడలేకపోతోంది. అదృష్టమో దురదృష్టమో అన్నయ్యకు పిల్లలు పుట్టలేదు. అదే మంచిదిలే అంటుంది అమ్మ!'' కల్పన ఆగింది.

''నా జీవితం అద్భుతంగా వుంది మైత్రీ, అది నిజమే! కానీ దానికోసం అన్నయ్య జీవితం



పణంగా పెట్టాడన్న నగ్నసత్యం నన్ను అప్పుడప్పుడూ మానసిక వేదనకు గురిచేస్తుంది.''

''ఆమె.. అదే మీ వదిన ఇక్కడికి రాదా?'' పొడిపొడిగా అడిగింది మైత్రి. ఆమె మనసుని పిడికిలితో నొక్కినట్లుగా బాధ!

''ఎందుకు రాదు, వస్తుంది. కానీ అన్నీ అన్నయ్యే చేయాలి. ఆమెకి విపరీతమైన అభిమానం. అందుకని ఎక్కువగా రాదు. ఇప్పుడు మా మామగారికి ఒంట్లో బాగోలేదని అంతా మెడ్రాస్ వెళ్లారు. తోడుగా అన్నయ్య వెళ్లాడు. ఈవేళ రాత్రికి ఇక్కడికి వస్తారేమో..'' కల్పన ఆగింది.

కె. చంద్రావతి

మైత్రి ఏం మాట్లాడలేదు. గుండెల్లో బాధ, శరీరమంతా పాకుతోంది.

కల్పన లేచింది.

''నేను వస్తాను మైత్రీ! నేను రేపు వెళ్ళిపోవాలి! మా అత్తగారూ, మామగారూ రేపు వచ్చేస్తారు. ఆయనకీ యిబ్బంది. రేపుపొద్దున్న ఓసారి మా

యింటికి రా, అమ్మ అడిగింది ని ప్పు.. అన్నట్టు నీ తిరుగు ప్రయాణం ఎప్పుడ ''

''అమ్మకు వంట్లో బాగా లేదు క ా! రేపు హైదరాబాద్‌కి వెళ్ళి టెస్టులవీ చేయి ి, వీలైతే నాతో తీసుకెళదామనుకుంటున్నా '' మైత్రి ఏదో ఆలోచిస్తూ చెప్పింది.

''చాలారోజుల తర్వాత వచ్చావు కద ఓ రెండు రోజులుండు, బావుంటు ి. అన్నట్లు మైత్రీ! మీ అన్నయ్య ఇల్లు అవే స్తానంటున్నాడు, నీకు తెలుసా? ఎక్కడో ట్ కొంటాడట'' కల్పన మెట్లదాకా ె ), వెనక్కు తిరిగి అంది.

మైత్రి ఆశ్చర్యపోయింది.

''తెలీదే, కనుక్కుంటాను'' అంది.

''సరే నే వెళతాను, నువ్వు ( ా క్రిందికి!''



## అనిల్‌కపూర్‌కి అవార్డు

**నటుడు అనిల్ కపూర్ ఈమధ్య వార్తల్లో వ్యక్తిగా అందరి నోళ్లలో నానుతున్నారు. సినిమా, సాహిత్య రంగాల్లో విశేషకృషి సాగించిన వారికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చే అవద్ సమ్మాన్ అవార్డును ఈ ఏడాది అనిల్‌కపూర్‌కి లభించింది. ఈ అవార్డు కింద [illegible]రూపాయల నగదు, ప్రశంసాపత్రం అందజేస్తారు.**

''రాను, కొంచెంసేపు కూర్చుని వస్తా ''

మైత్రి కూర్చున్న చోటి నుంచి కదల ు.

కల్పన వెళ్ళిపోయింది.

చీకటిలాగే జ్ఞాపకాలూ కమ్ముకుంటు ్నయి మైత్రి మనసులో.

ఈవేళ మనసులో ఏదో తెలియని బా ాగే, చాలా ఏళ్ళక్రితం ఒకసారి తనని వెంట డితే, ఇలాగే మేడ మెట్లెక్కి వచ్చి మోకాళ్ళలో దూర్చుకుని కూర్చుంది.

సెలవులు! ట్యూషన్స్ లేవు. వదిన ్లల్ని తీసుకుని పుట్టింటికి వెళ్ళింది. ఇంట్లో బి య్యం, సరుకులు నిండుకున్నాయి. ఆ విషయ తల్లి నిన్ననే గుర్తు చేసింది. పొద్దున్న ఓ అరపా రవ్వ వుంటే అక్క ఉప్మా చేసింది. పిల్లలకీ తండ్ర సరిపోయింది అది. తండ్రికి పేకాటకి డబు ్లేవు. అందుకే వరండాలో ముసుగుతన్ని ప కున్నాడు. తల్లి మధ్యగదిలో కొంగు పర కొని పడుకుంది. అక్కయ్య చిరిగిన చీర కుట కుంటోంది.

అక్క-పిల్లలు మధ్యాహ్నమే ఓసారి ల్లిని చిన్నగా అడిగి చూశారు. ''అమ్మా! అ ం'' అని. అక్క గిన్నె అడుగున ఉన్న ఉప్మా ్రో ముద్దా పెట్టడంతో వాళ్ళకి అర్థమయిపోయింది ఆ పూట భోజనం లేదని.

తను కాళ్ళీడ్చుకుంటూ రెండు కిలోమీటర్లు నడిచి వెళ్తే ప్రతిమ లేదు. ఊరెళ్ళింది. నౌకర్లు తప్ప ఎవరూ లేరు. ఈసురోమంటూ వట్టి చేతుల్తో వచ్చిన తనని చూస్తే పిల్లల కళ్ళలో నిరాశ!

తల్లీ, అక్కా తనను చూడగానే పరిస్థితి అర్థం చేసుకొని మరేమీ ప్రశ్నించలేదు. తండ్రి ఓరకంటితో చూసి నిద్ర నటించసాగాడు.

గ్లాసు నీళ్ళు తాగి పడుకుంది మైత్రి.

ఎండకి తిరిగి వచ్చిందేమో కడుపులో ఏమీ లేకపోయినా నిద్రపట్టింది. మెలకువ వచ్చి చూసే సరికి సాయంత్రం ఐదు కావస్తోంది.

లేచి పెరట్లోకి వచ్చింది కల్పన కనబడుతుందేమోనని. వాళ్ళంతా వూళ్ళోనే పెళ్ళికి వెళ్ళారు. కనబడితే ఓ యాభై అడగాలి. పిల్లల్నెలా పస్తుంచటం!

కల్పన కనిపించలేదు. మేడమెట్లెక్కి గోడనానుకుని కూర్చుంది నీరసంగా.

అంతలో అక్కకొడుకు ఏడేళ్ళవాడు గోవిందు పరిగెత్తుకొచ్చాడు.

''పిన్నీ! మరేమో ఆంటీ బియ్యం పంపించిందంట, అమ్మమ్మ నిన్ను రమ్మంటోంది'' వాడు వగరుస్తూ చెప్పాడు.

ఆశ్చర్యపోయింది తను. ప్రతిమ ఊళ్ళో లేదు. తనకా విషయం ఖచ్చితంగా తెలుసు! రేపు కానీ రాదని ఇంట్లో నౌకర్లు చెప్పారు. గబగబా కిందకి దిగి వచ్చింది మైత్రి.

తల్లి సంచిలో బియ్యంకాక మిగతా పరుకులు తీస్తోంది. కందిపప్పూ, చింతపండూ, కొబ్బరికాయలూ, ఇంకా కూరగాయలూ, సబ్బులూ, పేస్ట్‌తో సహా..వేడి వేడి ఇడ్లీ పొట్లం, బ్రెడ్డూ బిస్కట్లూ కూడా వున్నాయి.

''ఎవరు తెచ్చి యిచ్చారు?'' తల్లినడిగింది మైత్రి.

''ప్రతిమ పంపించిందని చంద్రం తెచ్చాడు'' అంది క్లుప్తంగా. ప్రతిమ అన్న పిల్లలకు మైత్రి ట్యూషన్ చెపుతోంది.

అంటే ఇది చంద్రం పని అన్నమాట!

పిల్లలతోపాటు తండ్రికీ ఇడ్లీలు పెడుతోంది అక్కయ్య.

''స్నానం చేసి వంటకు పెడతాను'' తల్లి పెరట్లోకి నడిచింది.

''సరే! నేను బియ్యం కడిగేసి, పచ్చడి రుబ్బి పెడతాను'' అంటోంది అక్కయ్య.

మైత్రి తిరిగి పెరట్లోకి నడవబోతుంటే-''నువ్వూ రెండిడ్లీలు తినకూడదా మైత్రీ! ఉదయం నించీ ఏం తినలేదు కూడాను'' అంది మైత్రి అక్క.

''వద్దు. ఒకేసారి భోంచేస్తాను''

తిరిగి డాబా మీదకి నడిచింది. చీకటిని చీలుస్తూ చంద్రుడు ఉదయిస్తున్నట్లే, ఆమెకి అక్కడ చంద్రం కనిపించాడు.

అతనూ ఆమె కోసమే ఎదురు చూస్తున్నట్లుగా కొంచెం కోపంగా, సీరియస్‌గా వున్నాడు.

''ప్రతిమ ఊళ్ళో లేదు. అవన్నీ ఎవరు పంపించారు?'' కొంచెం విసురుగానే అడిగింది మైత్రి.

తన నిస్సహాయత మీదా, ఆకలి మీదా, తననీ పరిస్థితులలోకి నెట్టిన వ్యవస్థ మీదా అంతులేని కోపం ఆమె మాటల్లో బయటపడింది.

''నేను మధ్యాహ్నం గోవిందు ఎండలో ఆడుకుంటుంటే అడిగా. ఏరా భోంచేశావా అని. వాడు నసుగుతూ చెప్పాడు. ఎవ్వరూ భోంచేయలేదు, బియ్యం అయిపోయాయి అని. ప్రతిమ ఊళ్ళో లేకపోతేనేం నేను లేనా? ఎందుకు మైత్రీ నీకు అంత అభిమానం! పసిపిల్లల్ని పస్తులుంచడానికి నీకు మనసెలా వచ్చింది?'' అతని కంఠంలో బాధతో కూడిన కోపం ధ్వనించింది.

''పస్తులన్నా వుంటాం లేకపోతే అందరం ఆక

లితో ఘస్తాం! అందుకని నువ్వు బిచ్చం వేస్తావా?'' కచ్చిగా అనేసి కూలబడింది.

అతనికీసారి కోపం రాలేదు. నవ్వొచ్చింది. ''సరే..యింతకీ నువ్వు ఏమైనా తిన్నావా''

మైత్రి ఏం మాట్లాడలేదు. ఆమెకి మాట్లాడితే కన్నీళ్ళు వచ్చేలా వున్నాయి.

''అమ్మా వాళ్ళు పెళ్ళి నుంచి వచ్చేశారు. వంట చేస్తున్నారు. తెచ్చి తినిపించమంటావా?'' అతడి కంఠంలో చిలిపితనం!

అది చిన్నప్పటి నుంచీ స్నేహం పెరగటం వల్ల ఏర్పడిందా?

'వెళ్ళు! పెళ్ళి ఏమైనా తిను, పో అన్నం తెచ్చి తినిపించమంటావా? ఈసారి చిలిపితనం రెట్టింపు అయింది.

చివుక్కున లేచింది తను. చంద్రం పట్ల కృతజ్ఞత పైకి ప్రవహిస్తుండగా గబగబా క్రిందకి వచ్చేసింది. మెట్లు దిగే ముందు తిరిగి చూస్తే చంద్రం చేతులు కట్టుకుని చిన్నగా నవ్వుతున్నాడు.

తర్వాత ఈ సంగతి తెలిసి ప్రతిమ తనని తెగ ఏడిపించేసింది.

★ ★ ★

''భోజనానికి వస్తావా?''

మేడపైకి ఎప్పుడు వచ్చిందో వదిన మాటలకి ఈ లోకంలోకి వచ్చింది మైత్రి.

''మీ చిన్నాన్న వచ్చారు నిన్ను చూడడానికి.'' తిరిగి వదినే అంది.

మైత్రికెందుకో నవ్వొచ్చింది. తాను కష్టాల్లో వున్నప్పుడు ఎంత విదిలించి కొట్టాడు! తను జన్మలో మరచిపోగలదా!

క్రిందికి వచ్చి చిన్నాన్నతో క్లుప్తంగా మాట్లాడితే దాని సారాంశం, ఎప్పుడో ఇంజనీరింగ్ పాసైన కొడుకు స్టేట్స్‌కు వెళ్ళేందుకు సహాయపడాలని.

''చూద్దాంలే'' అని తప్పించుకుంది మైత్రి.

చిన్నాన్న వెళ్ళిపోయాక గుర్తొచ్చింది. తను డిగ్రీ పాసైనప్పుడు ఇంటికొచ్చి మరీ బిఇడి చేయమని అన్నకీ తల్లికీ సలహా ఇచ్చాడు. పైగా తను పి.జి. చదవడానికి ప్రయత్నం చేస్తోందని తెలిసి తిట్టాడు కూడా.

మైత్రికి మళ్ళీ చంద్రం గుర్తొచ్చాడు.


ఆవేళ తను బి.ఇడి అప్లికేషను తీసుకొని వస్తోంది. చంద్రం ఎదురొచ్చాడు

''ఎమ్మెస్సీ ఎంట్రన్స్‌కు ప్రిపేర య్యారు కదా నువ్వూ ప్రతిమా ఇద్దరూ? ఇప్పుడు మళ్ళీ బిఇడికి దేనికి?''

మైత్రికెందులో ఆవేళ చిరాగ్గా వుంది.

''ఆశలుండగానే సరా! అందరికీ అవకాశాలు రావద్దూ! బిఇడి అయితే తొమ్మిది నెలల్లో అయిపోతుంది. ఇప్పుడు టీచర్ ఉద్యోగాలూ బాగానే వున్నాయి'' కొంచెం విసురుగా జవాబు చెప్పింది.

''ఏం వుద్యోగాలు? రెండేళ్ళు పన్నెండొందల్తో గడపాలి. అదీ ఏ పల్లెలకో వేస్తారు. నువ్వు ఎమ్మెస్సీకి ఎక్కడయినా వేరే వూరికి వెళ్ళాలా? ఉన్న వూళ్ళోనే చదువు. ప్రతిమ అన్నిట్లోనూ సహాయం చేస్తోంది. ఎలాగూ నువ్వు ట్యూషన్స్



చెబుతూనే వున్నావు. ఏ ప్రైవేట్ కాలేజీలోనో లెక్చరర్‌గా జాబ్ వస్తుంది. పిచ్చి పిచ్చి ఆలోచనలు మాని ఎమ్మెస్సీలో చేరు''

అతను కొంచెం స్వాంతనగానే చెప్పాడు.

''సలహాలివ్వడం మాని ఆ పనేదో తమరు చెయ్యొచ్చు కదా! డిగ్రీ పూర్తి చేస్తే అందరం సంతోషిస్తాం!'' కొంచెం వెటకారంగా అంది.

''నన్ను మళ్ళీ వెక్కిరిద్దువుగానీ, నీ చదువు విషయంలో మాత్రం నేను చెప్పినట్లు విను. చదువనేది ఒక వరం లాంటిది. అది అందరికీ లభించేది కాదు. ఇప్పుడు కొంచెం కష్టపడితే రేపు సుఖపడేది నువ్వే!''

ఇప్పుడు తను సుఖంగా వుందా! నిజమే! డబ్బుంది. డబ్బుతోపాటు అన్ని సుఖాలూ వున్నాయి. కానీ మనసులో ఏ మూలో వెలితి వుంది. అది డబ్బుతో పూడ్చుకునేది కాదు.

''ఏమిటో వచ్చినప్పటి నుంచీ ఆలోచిస్తూనే వున్నావు మైత్రీ!'' అన్నయ్య మాటలకు ఈ లోకంలోకి వచ్చింది మైత్రి.

''ఏమీ లేదు'' అన్నం గబగబా కలుపుతూ అంది.

''మైత్రీ! నీతో ఒకటి చెబుదామనుకుంటున్నాను''

''ఏమిటి?'' అంది ప్రశ్నార్థకంగా చూస్తూ.

''మన ఇంటికి మంచి రేటు వస్తోంది మైత్రీ! ఇది అమ్మేసి ఏదైనా ఫ్లాట్ కొనుక్కుందామనుకుంటున్నాను. చెల్లాయి కొడుక్కు మా పెద్ద బుజ్జిని ఇచ్చి చేసేస్తే చెల్లాయి వాళ్ళ దగ్గరకి వెళ్ళిపోతుంది. ఇక్కడ గోవిందుడు నీ సహాయంతో అమెరికా వచ్చే ప్రయత్నంలో వున్నాడు కదా! అమ్మను కొన్నాళ్ళు నువ్వు తీసుకెళతానంటున్నావు కదా! పిల్లల పెళ్ళి అయ్యాక అమ్మేస్తాను, ఏమంటావు?''

## నమ్మితే నమ్మండి

**పగలనక రాత్రనకా అసలు విశ్రాంతే లేకుండా తెగ బిజీగా ఉన్నానంటోంది ఐశ్వర్యారాయ్. 'ఒక్కోసారి వారాల తరబడి షూటింగ్‌లు ఉండి ఇంటికి రాలేక చాలా ఇబ్బంది పడుతున్నాను. మంచి పొజిషన్‌కి రావడానికి ఇలాంటి కష్టాలు తప్పనిసరి' అంటోందామె. ఏమిటీ? ఈమె అంత బిజీగా ఉందా? మమ్మల్ని నమ్మమంటారా అంటున్నారా? నమ్మడం నమ్మకపోవడం అనేది మీకే వదిలేస్తున్నాం.**

మైత్రి ఓ నిముషం మాట్లాడలేకపోయింది.

''నీ యిష్టం అన్నయ్యా!'' అంది చివరికి.

రాత్రి కలత నిద్ర! ఎవరో పిలుస్తున్నారు తనని! చంద్రమా! రమేషా?

★ ★ ★

ఉదయం పొద్దెక్కాక లేచింది మైత్రి. పెరట్లోకి అడుగు పెట్టగానే- ''బాగున్నావా మైత్రీ!'' అంటూ ఎంతో పరిచితమైన కంఠం వినబడేసరికి ఆశ్చర్యంలో తలెత్తింది.

గోడకవతల చంద్రం నిలబడి వున్నాడు. మనిషి కొంచెం లావయ్యాడు. జుత్తు కొంచెం పలచబడింది. ముఖంలో చిలిపితనం స్థానే పెద్దరికం చోటు చేసుకుంది.

ఓ నిముషం ఏం మాట్లాడాలో తోచలేదు.

తన పిహెచ్‌డీ అయిపోయి విదేశాలకు వెళ్ళే అవకాశం వచ్చినప్పుడు చంద్రంతో ఎంత దెబ్బలాడింది తను.

''అవసరం లేదు, నేను వెళ్ళను. అసలు నేను బి.ఇడి. చేసి వుంటే పీడాపోయేది. అంతదూరం వెళ్ళి నేను ఎలా వుండగలను?'' దాదాపు ఏడుపు ముఖం పెట్టింది.

''ఏంత! ఒకటి రెండేళ్ళలో తిరిగి వచ్చేద్దువు గానీ. ఎంత అదృష్టం వుంటే నీకు ఇంతమంచి అవకాశం వస్తుంది?''

ఎంత నచ్చచెప్పాడు. డబ్బు సాయం చేశాడు. కానీ అతడికి పెళ్ళి కుదిరిందనే విషయం తనకి తెలియలేదు.

ఆ విషయం గుర్తుకు రాగానే మైత్రికి మనసంతా ఎలాగో అయిపోయింది.

''నిన్నే మైత్రీ! మమ్మల్ని మరచిపోయావా?'' చంద్రం తిరిగి ప్రశ్నించాడు.

మైత్రి ఈ లోకంలోకి వచ్చింది.

''అవును'' నవ్వుతూనే అంది వ్యంగ్యంగా.

''ఎందుకు గుర్తు పెట్టుకోవాలి?'' తిరిగి ఎదురు ప్రశ్నించింది.

''నువ్వేం మారలేదు మైత్రీ!'' చంద్రం చిన్నగా నవ్వాడు.

అప్పుడే అక్క పెరట్లోకి వచ్చింది.

''నువ్వా చంద్రం? ఎప్పుడొచ్చావు? నీ భార్య కూడా వచ్చిందా? అయినా గోడ దగ్గర మాటలేంటి మైత్రీ! చాలా రోజులయింది కదా? మీ యింటికి వస్తుందిలే!''

''రాత్రి పొద్దుపోయి వచ్చాం అక్కా! నా భార్య కూడా వచ్చింది'' చంద్రం మైత్రినే గమనిస్తూ చెప్పాడు.

తనకా విషయమే గుర్తు రానందుకు మైత్రి తనలో తనే తిట్టుకుంది.

''ఇంటికి రా మైత్రీ!'' అతను పిలుస్తున్నాడు.

వస్తానన్నట్లు గబగబా తలూపింది మైత్రి.

ఎనిమిదిన్నరకంతా తయారై మైత్రి చంద్రం వాళ్ళింటికి వెళ్ళింది. కల్పన ఎంతో ఆప్యాయంగా ఎదురొచ్చింది. చంద్రం తల్లినీ, వదినీ పరామర్శించింది మైత్రి.

''నువ్వెంతో అదృష్టవంతురాలివమ్మా!'' అంది చంద్రం తల్లి. మైత్రి మనసులో నిట్టూర్చింది.

కల్పన గదిలోకి తీసుకెళ్ళి చంద్రం భార్య జ్యోతిని పరిచయం చేసింది. నడవ లేకపోయినా మనిషి చక్కగానే వుంది.

కల్పన కాఫీ టిఫిన్లు తేవడానికి వెళ్ళినప్పుడు జ్యోతి మైత్రితో అంది.

''మీ బాధ్యతలన్నీ తీరిపోయాయి కదా! మీరు పెళ్ళెందుకు చేసుకోలేదు?''

ఎవరూ అడగని ప్రశ్న!

''కల్పనా, మావారూ అప్పుడప్పుడూ మీ గురించి చెపుతుంటారు. ఇప్పుడు మిమ్మల్ని చూశాక అనిపిస్తోంది, మీకు పెళ్ళి కానందుకు నిండుదనం లేదని. నాకూ పెళ్ళంటే ఇష్టం వుండేది కాదు. కానీ దేవుడిలాంటి మనిషిని చేసుకున్నాక పెళ్ళి మీద గౌరవం పెరిగింది నాకు.''

మైత్రి ఆమెని తేరిపార చూసింది.

ఆమె మాటల్లో ఎంతో తృప్తీ, నిజాయితీ వున్నాయి.

''మీరు తప్పక పెళ్ళి చేసుకోండి. నా మాట మరచిపోకండి'' మైత్రి గదిలోంచి లేచివచ్చేటప్పుడు ఆమె తిరిగి రెట్టించి అంది. ఆ కంఠంలో ప్రాధేయత వుంది.

తన చేతుల్లో ఉన్న బొమ్మను ఎదుటి వ్యక్తి లాక్కుపోతుందేమోనన్న బెదురూ వుంది.

మైత్రికి నవ్వొచ్చింది.

హాల్లో చంద్రం వున్నాడు.

''ప్రతిమను చూశావా?'' మైత్రి అడిగింది.

''చూశాను. తను ప్రస్తుతం చాలా డిప్రెషన్‌లో వుంది. వాళ్ళ నాన్నగారితో మాట్లాడాను. తనకి ముందు ఏదైనా పని కల్పించాలి. అందుకే ఇదివరకు మీరు చదివిన కాలేజీలో టెంపరరీ లెక్చరర్‌గా చేరమన్నాను. ఈవెనింగ్ కంప్యూటర్ క్లాసెస్ కండక్ట్ చేయమన్నాను. తర్వాత ఏం జరుగుతుందో మళ్ళీ ఆలోచిద్దాం!''

మైత్రి ఆశ్చర్యంగా అతణ్ణే చూసింది.

ఇతనికి సాటి మనుషులంటే ఎంత ప్రేమ! తనకి కూడా రాని ఆలోచన యిది! ఇతను అప్పుడే ఆచరణలో పెట్టాడు.

మైత్రి ఇంటికి బయలుదేరేటప్పుడు అన్నాడు- ''ఎన్ని రోజులుంటావ్ మైత్రీ!''

''అమ్మకు వంట్లో బాగా లేదు. ముందు హైదరాబాద్ తీసికెళ్ళి చెకప్ చేయించి నాతో తీసికెళదామనుకుంటున్నాను. ఓ పదిహేను రోజులుంటాను'' అంది.

''అప్పుడప్పుడూ వస్తూవుండు మైత్రీ! జన్మభూమినీ, అయినవారినీ కాదనుకుని అక్కడే సెటిల్ అవ్వాలనుకునే ఉద్దేశం ఉందా? కానీ అప్పుడప్పుడూ వారిని పలకరించడం కూడా నీ ధర్మం! అది మరచిపోకు! ఈసారి జంటగా తిరిగిరా! ప్రతిమ నీ గురించి అంతా చెప్పింది'' చంద్రం కంఠంలో అభ్యర్థన!

మైత్రి అతని కళ్ళలోకి లోతుగా చూసింది.

అక్కడేం జవాబు దొరకలేదు. ప్రశాంతంగా వున్నాయి. కానీ మైత్రికే కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

''పిచ్చిమైత్రీ!'' అన్నాడతను ఆమె చేయి నొక్కి.

తల్లిని తీసుకుని బయలుదేరేటప్పుడు అన్నయ్యతో ఖచ్చితంగా చెప్పింది మైత్రి.

''ఇల్లు అమ్మేసే ఆలోచన మానుకో అన్నయ్యా! నువ్వు కావాలంటే వేరే ఫ్లాట్ కొనుక్కో! ఈ ఇంటిని రీమోడల్ చేయించు, డబ్బు పంపుతాను. కనీసం అమ్మ వున్నంతవరకయినా ఈ ఇల్లు వుండనీ''

అన్నయ్య ముఖం వికసించగా, తల గబగబా వూపాడు.

తన మనసులోనూ, జీవితంలోనూ గోరంతదీపం వెలిగించిన దేవుడికి తనిచ్చే కానుక ఏముంది? అప్పుడప్పుడూ తన రాక వల్ల అతడు పొందే ఆనందం తప్ప?

